మూహూర్తమునకు రమ్మని రాసేశారు. పెళ్ళికి అన్నీ సిద్ధంఅయినా వితంతువివాహం కాబట్టి పురోహితులందరు కట్టుకట్టి రావటం మానేశారు. ఆసమయానికి బాల్యస్నేహాని విచ్ఛిన్నం కావడం యిష్టంలేకో భగవంతుడులాగ హరిదాధభక్తుడు అకస్మాత్తుగా తటస్థించాడు. ఆయనయే ఈపెళ్ళికి పురోహిత్యం వహించి పెండ్లి సానుకూలపరిచాడు.

---

# ఆక్టింగు అడాపిషే.

నడిమింటి. గుంపస్వామి.

---

వేసవికాలపు చదువుల్లా ఈఆక్టింగు ఉద్యోగాలు వెలుగుతున్నాయి. ఇవి ఎప్పుడు పుడతాయో, ఎప్పుడు గిడతాయో ఎవ్వరికీ తెలీదు. అంతా అధికారిచేతులో ఉంది. ఆక్టింగుమేన్ (Acting Man) అవి వేకిఅయినా, వినయవిధేయతలతో అధికారిపాద సేవచేస్తూ, అతని (camps) లో ఐ. సి యస్ (I C. S) పని నాచరిస్తే ప్రేమోపంతోకూడా పెర్మనెంటు అయితీరాలన్నమాటే. అధికారేకాని గట్టివాడయితే చెతిక్రింద వాళ్ళసంకనాకే రన్నమాటే. ఆసమయములో రియల్ మెరిట్ (Real Merit) ఉన్నవాడే ప్రకాశిస్తాడు. ఆక్టింగు ఉద్యోగాలకైనా అతీతమైన శ్రీమదీసుకోపోతే లభ్యముగుట తటస్థించదు. దూరపుకొండలు నునుపన్నట్లు ఎవడో ఒక జిల్లావాడు మూడుమాసాలు శెలవు పెడితే, మరో అయిదు జిల్లాలుదాటి ఆరో జిల్లాలో వసించుతూన్నవాడిని ఆక్టింగు చెయ్యమని ఉత్తర్వు. మాటలు వేరు కట్లువేరు ఆచారాలు వేరు.

దూరాభారపు ఆక్టింగులో, దగ్గర ఆక్టింగులో సంవత్సరానికి రెండుమూడు తేకితే (ఒక్కొక్కటి నాలుగైదు మాసాలుండాలి లెండి) నా నిరుద్యోగసమస్య పరిష్కారం అవుతుంది. ఆసధ్యను బ్రహ్మగారి దయవలన వోరెణ్ణెల్లు ఆక్టింగు (acting) దొరికింది. అది పూర్తిఅయిన దగ్గరనుంచీ రొటీను (Routine) వరుసలోపడి, బద్ధకానికి అగ్రస్థానం యిచ్చేసేను. నేనెప్పుడేనా ఖులాసాగా మాట్లాడితే మాకమలం ముఖం యిట్టిపెట్టుకొని ఉద్యోగం సంపాయించుకోలేని మొగాళ్ళతో మాట్లాడటమేమిటి! తన వంటింట్లోకి పైటసవరించుకొంటూ దూరేశేది. ఆఖుకు మాలాంటి నిరుద్యోగులు ఆడవాళ్ళకన్న దిగువయిపోయారు గదా భగవంతుడా అని విచారిస్తారు ఆరోజు సాయంత్రాన్నే బయులుదేరి నా ఫ్రెండు (Friend) విశ్వంవూరునే వెళ్ళి అక్కడేమైనా ఫేటు (fate బాగుంటుందేమో అని. మావిశ్వం చాలాగౌరవంచేసి, నాదీనాలాపాల్ని యూవత్తూ విని, 'రోలువచ్చి మద్దెలతో ఫిర్యాదు (Report) చేసి నట్లుందిరా బ్రదర్" అని అనేసరికి, నాకాశ్చర్యంవేసి 'నాకేట గిరీలో నీవు కూడా చేరావా! నాయనా!" అని అనుకున్నాను.

పొల్లుభాతా కాని కొట్టేసరికి రాత్రిపదయింది. వాడికష్టాలు నేను, నాకష్టాలువాడు ఒకరి

కోకరు చెప్పకోని సేవదీర్చుకొన్నాం. దేశం అంతా చదువుల్తో వెలుగుతున్నాది. సంవత్సరం అంతమయే సరికి, (Manufa ctured goods) లా [(పారిశ్రామిక ప్రదేశాల్లో) తయారైన సామగ్రి ఎగుమతి చేసినట్టుగ] డిగ్రీలు పుచ్చుకొనేవాళ్లు, S. S. L. c లు, ట్రైనింగువాళ్లు, యింకా తరతరహాల వాళ్ళే తయారౌతూయుంటే, మనల్ని చూసేవా రెవరోయి. అని లెక్చరుగొడుతూ, తన గ్రామముచ్చట్లన్నీ ముడిగా మూడు ముక్కల్లో తేలించేసు మావిశ్వం. అంతలో చికాకు, ఆవలింతలు, ఒళ్ళువిరుపులు కలిగేసరికి, యిద్దరం మంచాలమీదపడి, గుఱ్ఱులుపెట్టుచూ నిద్రపోయేము. ఆసమయాన్నే ఏమందోయి! సుగ్రీవరావుగారు, పార్వతీపురంనుంచి వచ్చేరట ఎక్కడున్నారు" అని ఓగొంతుక వినబడే సరికల్లా నాకు థప్పున తెలివివచ్చింది. మావిశ్వం మాత్రం మామూలాగే కుంభ ఆరాధిస్తున్నాడు. నేను లేచి "నాపేరేనండి సుగ్రీవరావుగారు! ఎందు కన్నాను. అతడు—అయ్యా మీ పేరో టెలిగ్రాం వచ్చింది."

నాకు భయంవేసింది. ఇల్లువదలి సాయంత్రమే వచ్చాను. అప్పటికే ఉపద్రవాలు లేచే. ఏలాగయినా పుచ్చుకోక తప్పదు!" అని సంతకంజేసి, వైరుచింపి చూచేసరికల్లా నాయదృష్టమేమని చెప్పను. అందులో నన్న హంశాలివి- "యమధర్మరాజుగారు వేసవిసమయమని మూడు మాసములు శలవు పెట్టిరి గాన, నిన్ను ఆపోస్టులో వేయడమైనది. వెంటనే Join (జాయన్) కావలయును—

— బ్రహ్మ —

మాకమలంతో చికాకుపడటం, నా కాగ్రహదేవత ఆవేశించడం, మావిశ్వం గ్రామం ఉడాయించటమే మందిభాన్ను అనుకున్నా! లేకపోతే యీ పుద్యోగం సంప్రాప్తమౌతుందా! కల్ల! మరి యింటికైనా ఉత్తరం వ్రాయకుండా మావిశ్వాం నేనా లేపకుండా బుర్రబుర్రన మోటారు సైకిల్కి ఉడాయించా—

రాత్రి పన్నెండయింది గమ్యస్థానం జేరుకునే సరికి అందరూ యింతకు ముందే నన్నెరుగుదురు గనుక మరేమీ భయవిహ్వలచిత్తులు కాకుండా వినయపూర్వకంగా సాష్టాంగ దండప్రణామాలాచరించేరు. ఒబీడియన్సు, respect చూచేసరికల్లా నాకు చాలా ఆనందంకలిగింది. కోర్టులో కళ్ళేసరికి చిత్రగుప్తుడు నమస్కారంచేసి 'బాబూ! చాలా కేసులు పెండింగులో (Pendinding) ఉన్నాయండి. అవి పరిష్కారం కావాలి! రేపే మళ్ళా రిపోర్టువ్రాసి పంపవలసియుంటుంది!" అన్నాడు' మాకోర్టుకి రాత్రిపగలు అన్నవిచక్షణ ఉండదులెండి. ఇక్కడకోర్టుల్లా అనుకున్నారా యేమిటి! గంటవర్కు చేస్తే రెండుగంటలు రెస్టు (విశ్రాంతి) యివ్వటకావాలి! అలాంటి సందర్భాలో న్యాయాన్యాయవిచక్షణ కష్టంగా ఉంటుంది. రెస్టు కావాలి అంటే కాఫీకావాలి! కాఫీకావాలీ అంటే డబ్బుఉండాలి! డబ్బు ఉండాలీ అంటే కక్కుర్తిపడాలి! ఇంతగాభరా ఉంది! గాని మాకోర్టులో అలాంటీ అసందర్భాలు యేమీ ఉండవని చెప్పటంలో భేషజం యేమీ లేదు.

నేను అయిదు నిమషాలు rest తీసుకొని (అప్పుడే వచ్చేను గనుక) వెంటనే ఖైదీలు ఒక

559

రి తరువాత యొకర్ని ప్రవేశపెట్టుమన్నా" కి కరులు చిత్తం అని శెలవు తీసుకున్నారు. చిత్రగుప్తుడు టెంచీగుమాస్తాలాగూచున్నాడు—

(కింకరు లొకఖయిదీతో ప్రవేశం.)

నేను—"ఏమిరా నీవేమి తప్పు జేసితివి !"

ఖైదీ—అయ్యా! మీరు నేనేమో వరాయి దాంతో పాపోయే నని యూహ్యకవచ్చారండి! కాని అదివొట్టి అబద్ధం !

నే—"చిత్రగుప్తా! చిఠానుజూడు—"

చి—(సర్దుకొని చిఠాతిరుగవేసి) ఇతడు నాలుగుమాసములు క్రిందట తన ప్రాణస్నేహితుని యింటప్రవేశించి, నమ్మకమైన వాడవలె నటించి ఒకనాటిరాత్రి స్నేహితుని భార్యను బలవంత పరుప జొచ్చినక్రూరుడు—

నేను:-(కోపంతో) ఏయ్ భటులు ! ఈమిత్రివంచకునికి చర్మం వలచివేయండి.

నే:-చిత్తమని ఖైదీని నెట్టుదురు.

* * * *

(రెండో ఖైదీ ప్రవేశం)

నే:-నీసంగతేమిటో అబద్ధమాడకుండా చెప్పు! "

ఖై:-అయ్యా అలాగయితే వినండి ! నేను చాలా బీదవాడను. ఊహూర ముష్టెత్తుకొని అతికష్టంగా కొంతకాలం నాకుటుంబముతో గడిపేను. మాగ్రామంవారు నామీదకోపించియో మరెందుచేతనో నన్ను నాకుటుంబాన్ని తగిలివేశారు. మేము మరోవూరు చేరుకున్నాము. అచ్చటున్న వారంతా ధనవంతులేగాని, అతి లోభులు. అటువంటి గ్రామంలో మమ్మెవరు చూచుక. మండువేసవిలో, రెండురోజులనుంచీ అన్నోదకాలకు బాధిపోవుటచే మలమలమాడి పోయి ప్రతీగుమ్మము త్రొక్కి నాదీనత్వమును ప్రకటించేను కాని ప్రతివారును నన్నుతిట్టి, కొట్టువారలే కాని ఒకమహాత్ముడైనా పిడికెడు బియ్యముగాని, పట్టెడన్నముగాని పెట్టుటలేదు. కూలీనాలీ చేసుకునేందుకా చాలా ముసలివాడిని. యెట్లు యీదీనుని పొట్టపోషణ జరుగుట ! నాకు వారి నిర్దాక్షిణ్యతను జూచి కడు కోపం వచ్చినది. ఏమియు చేయలేక, కసితీర్చుకొనవలె ననెడి యుద్దేశముతో వెడలిపోతిని. సాయంకాలం పడగానే ఒక ఏడేళ్ళపిల్లవాడు మేముండే తట్టు రాగానే, వానిఒంటిమీద నున్న వస్తువులు తీసికొని విడదివేసితిని. తరువాత యీభటులు నన్నీడ్చుకొని వచ్చిరి—

నే—(విచారించుచు) చిత్రగుప్తాయిదంతయు సత్యమేనా !

చి—(చిఠాచూచి) జాలిగొల్పు యీతని వృత్తాంతమంతయు సత్యమే !

నే—(రోషాకులిత నేత్రుండనై) అట్లయిన కింకరులారా ! ఇటు వినుడు ? లోకములో గల ధనమదాంధీభూతులైన పురుషుల గీటడగించి, వారి యావత్తుధనమును గొనితెండు ! దేశము నందు గల యెల్ల బీదలను పోషించవలయును. లోభత్వముచే నొప్పు లోకులను వైతరిణీనదిలో త్రోసివేయుడు.

నే—చిత్తము.

(3 వ ఖైదీప్రవేశం)

నేను—నీసంగతేమిటి.

ఖై—(పరిహాస భావముతో) నన్నెందులకు తీసుకొచ్చారో తెలియదండీ.

నేను—చిత్రగుప్తుని వైపు జూచితిని—చిత్రగుప్తుడు చిట్టాతిరగేసి, ఇతడు తనతల్లిగారి నీతులను నిరసించి, ఆమెను సకలబాధలను పెట్టి, యింటిలో గల ధనమును దొంగిలించి, దుర్వ్యసనముల పాలయ్యేడండి!"

నేను—తల్లిని ద్రోహముచేసే క్రూరునకెటువంటి శిక్ష విధించినా చాలదు. అందుచేత యీ దుర్మార్గుని శరీరము కండకండలుగా, దిన దినము తెగగొట్టుచుండుడు—

కిం—'చిత్తం' అనుచు, ఖైదీని కమ్చీలతో బాదుచు పోవుదురు.

(4 వ ఖైదీప్రవేశం)

నే—చిత్రగుప్తా! ఈఖైదీలు నిజమును చెప్పుకున్నారు. అందుచేత వారినడిగిన లాభము కనుపించుటలేదు. ఇతనేమి తప్పుచేసేను—ముసలివాడు గదా!"

చిత్రి—ఇతడు చట్టమునకు వ్యతిరిక్తముగా యేమియు నెరుగని నాలుగుసం॥రముల పిల్లను, ధనాశాపరుడై, ఒక ముసలితొత్తున కిచ్చి పెండ్లి గావించిన ద్రోహుడండి—

నే—ఓరి! ముసలిపీనుగా! యెంతపని నాచరించితివిరా! కింకరులారా! జాగుచేయక, యితని మెడకొక పాషాణమును గట్టి, కాకినాడ సముద్రములో త్రోసివేయుడు. ఆముసలిపీనుగయగు వరుని హిమాచలముమీదనుంచి త్రోయుడు ఆబాలిక ననాధశరణాలయమునకు బంపుడు—

కిం—'చిత్తం'.

* * * *

(5 వ ఖైదీ ప్రవేశం)

నే—ఇత నెవరీ విభూతి పిండికట్ల మనిషి.

చి—సంఘాన్ని దూషించేదవల పెద్యండి!

నే—ఏనుగుచే త్రొక్కించండి !

* * * *

(మరోఖైదీ)

నే—ఈనాగరికతా శిఖామణి యెవడోయి చిత్రగుప్తా !

చి—ఇతనో సినిమా ప్రొప్రయిటరండి. ఒకనాడితడు సినీమా ఉంటుందని అడ్వర్టయిజు చేసి, తండోపతండాలుగా వచ్చే ప్రజల్ని 'యీ రోజున సినీమా లేదం'టూ వంచనజేసిన ద్రోహి !

ఖై—'అయ్యా! క్షమించండి! ఆవేళ డైనమో చెడిపోయింది! మీకు ఆమరణము కాంప్లిమెంటరీ యిచ్చుకుంటాను! అందుకు నీనితో సంతోషించండి (అని 5 వేలు యిచ్చును)

నాకు అతనిచర్య చూచి చాలా కోపం వచ్చింది లంచాలు పుచ్చుకొనే మనిషి ననుకున్నాడు. ఎవడో కక్కుర్తిపడిన గాడిదుంటే యిదే అదును." బొక్కైన మాతో కాలక్షేపం చేదామనుకున్నావా! అదీకాక నాకు లంచంపోసి, క్షమాపణపొందు దామనుకున్నావా! Rascle అని రూక్షస్వరంతో సింహాసనంనుంచి లేచి ఒక్క చెంపకాయకొట్టేసరికి, ప్రక్కనున్న మా కమలం చెంప తడుముకుంటూ "యిదేమి గ్రహచారమండీ! యిలాకొడ్తునారు! అబ్బబ్బ!" అని యిట్టేముఖంపెట్టుకుంది, లజ్జ, సిగ్గు, నామొఖం మీద తాండవించేయి. అలాగే ప్రక్కమీద

కూర్చోన్నా! మాకమలం—"ఏమండీ! జను సుకున్నారా! యేమిటి! నాకు చాలా భయంగా ఉంది!" నేను నాకథంతా కంగాతలది సంగతి సందర్భం అంతా చెప్పేసరికి, మాకమలం విరగబడినవ్వి "మీఅక్టోంగులు కాను గాని, నాకు చెంపకాయలు భాగాతగుల్తునాయి వ్రితీ సారీ" అని హేళనచేసింది—

సర్వం కల్పితం.

---

# పిచ్చివాని పురాణం.

కాకరపర్తి విశ్వనాథరావు.

మాపరీక్షల రిజల్ట్సు సంగతి తెలుసుకొని నేనూ మారంగడు బజారువైపు షికారు బయలుదేరేము వెళ్లుతూవుండగా పెద్దగోల బయలుదేరింది అదేమిటాగోల అంటూ మేముకూడా వెళ్ళి చూసిమి ఎదురుగుండావున్న శాస్త్రుల్లుగారి యింటిముందు కటకటాలలో గొలుసులచేత బంధింపబడి తనవైపే చూస్తూవున్న జనసమూహమువైపు తుపానుతుంపరలాగ వుమ్మికటాక్షింపుచు కేకలు వేస్తు గంతులు వేస్తూ గడబిడ చేస్తూ కనబడ్డాడు ఒకపోత విగ్రహంలాగ పిచ్చివాడు.

నేను:-ఒరేయిరంగా పిచ్చివాడిని చూడరా అన్నాను. నవ్వుతూ మేమువాడగ్గరికి వెళ్ళగానే మారంగడికేసి చూస్తూ మొదలుపెట్టాడు వుపన్యాసం నేను పురాణంచెబుతాను వినండి వెధవల్లారా మాట్లాడేరంటే చంపేస్తాను సైలెంసుగావినండి అంటూ మొదలుపెట్టాడు పురాణాలెగలెయ్యా వినండి సుందరకాండలో భీష్మద్రోణమయూరధ్వజ లక్ష్మణసుగ్రీవుల దెబ్బలాట అన్నాడు పిచ్చివాడు నేను:- ఒరేయిరంగా చిత్రంగావుందిరా పీడిగ్గోంటి కాస్సేపు ఆతూముమీద కూర్చోరా విందాం అన్నాడు, సరే అన్నాడురంగడు. సరే మొదలుపెట్టాడు పురాణం వినండి శ్రద్ధగా కూర్చోండి చక్కగా పద్యములతో అర్ధములతో శ్లోకములతో పదచ్ఛేదములతో భావకవిత్వములతో చెప్పుతానన్నాడు సరే అన్నాను నేను. వాడు పద్యం మొదలుపెట్టినాడు

చ॥ వానరవీరు డొక్కడు సువీరపదాంబుజశ్రేణిహేమ నిరాంబుజ భీష్మద్రోణ కురుపాండవ క్లేశములెల్ల మెచ్చగా వాసవియొచ్చె అప్పుడు కడుపుబ్బరతో నఖలాంతకోటి సంక్షోభము చెందగా వినరెనాలితనంబున నొక్క శూలమున్॥

ఒరేయి అబ్బాయి ఎలాగుందిరా నాఆశుకవిత్వం అన్నాడు పిచ్చివాడు. మారంగడు మాక్షేమంగా వుంగి అంది. అయ్యా కానీయండి అన్నాను నవ్వుతూ. పిచ్చి: ఏక్పినట్టువుంది దీని అర్థంచెబుతాను వినండి మీకేమి తెలుసును కుట్టుకుంకలు వినండరా అప్పుడేమయిందంటే దమయంతిని బలాత్కారం చేయబోతూవున్న అకౄరుడుకు అడ్డువచ్చి వాసవి అనగా శూలపాణి ఒక్కగుద్దు గుద్దిన వాడాయెను వినండిరా తదనంతరంబు:

చ॥ హేమన్ నీరద భీషణావళులు సంభోవంద్య కేళీవినోదాక్షేపండున్ జగరాయ భూమణుడు నాథా శేశ్వరీ కల్పనా వాసుండున్ గజదైత్యవిభ్రమవిశారాధ్యుంము నెనట్టి యారా[illegible]ప్పుడు

562